జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - వర్కింగ్ ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 30-11-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 179 పేజీలు: 8 వెల : రూ.7


## రహదారుల నిర్మాణంతో..
# ఉత్తరాంధ్ర అభివృద్ధి

* రహదారుల నిర్మాణానికి సహకారం అందించండి
* కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కోరిన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, నవంబర్29 (వార్త):** ఉత్తరాంధ్ర జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే రహదారులకు మహర్దశ కల్పించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర రోడ్డు, రవాణా శాఖామంత్రి నితిన్ గడ్కరీని శుక్రవారం ఢిల్లీలో కలుసుకొని, వినతిపత్రం అందజేశారు. జిల్లా మీదుగా విస్తరించి ఉన్న జాతీయ రహదారి-16ను నరసన్నపేట - ఇచ్ఛాపురం మధ్య 6 లైన్లకు విస్తరించాల్సిన ప్రాధాన్యతను వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి విశాఖపట్నం మధ్య రహదారికి అనుబంధంగా అప్రోచ్ రోడ్డు నిర్మించాలని కోరారు. కళింగపట్నం - శ్రీకాకుళం - పార్వతీపురం మధ్య ఉన్న సీఎస్పీ రోడ్డును జాతీయ రహదారిగా అప్ గ్రేడ్ చేయాలన్నారు. అలికాం - బత్తిలి రోడ్డు విస్తరణతో ఒడిశాలోని పర్లాకిమిడిని కలపవచ్చని గుర్తు చేశారు. అలాగే డీపీఎన్ రోడ్డు (డోల - పోలాకి - నౌపడ) ను విస్తరించడం ద్వారా నరసన్నపేట - నౌపడ - మూలపేట పోర్టు - మెళియాపుట్టి) మార్గంలో కీలక పురోగతి సాధించవచ్చని వివరించారు. దీని ద్వారా దాదాపు లక్ష మందికి పైగా ప్రజలు, రైతులకు మేలు చేకూర్చవచ్చని తెలియజేశారు. జిల్లా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రాధాన్యతగా భావిస్తానని.. రోడ్లు విస్తరణతో ఉత్తరాంధ్ర జిల్లాల సమగ్ర అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. దీనిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు రామ్మోహన్ నాయుడు కార్యాలయం వెల్లడించింది.



### 'ప్రసాద్'లో అరసవల్లిని ఎంపిక చేయాలి

జిల్లాలోని ప్రముఖ సూర్య దేవాలయం అరసవల్లిని మాస్టర్ ప్లాన్ అమలుతో సమగ్రంగా అభివృద్ధి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ కోరారు. ఏటా ఆంధ్రప్రదేశ్ తోపాటు తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది భక్తులు స్వామివారి దర్శనాలకు వస్తుంటారని, దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకం తీర్థయాత్ర పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక విస్తరణ పథకం (ప్రసాద్) లో ఎంపిక చేయడంతో పాటు రూ.100 కోట్లతో అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని విన్నవించారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను ఆయన టీడీపీకి చెందిన ఎంపీలు ఎం.శ్రీభరత్ (విశాఖపట్నం), హరీష్ బాలయోగి (అమలాపురం), నాగరాజు (కర్నూల్), దగ్గుమాల ప్రసాదరావ్ (చిత్తూరు)లతో కలిసి ఢిల్లీలో శుక్రవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా దేశంలోనే అతి పురాతన, ఏకైక సూర్య దేవాలయం అరసవల్లి ఆలయ చరిత్ర, విశిష్టత, వాస్తు నైపుణ్యం, అభివృద్ధి ఆవశ్యకతను పర్యాటక మంత్రికి వివరించారు. చారిత్రకంగా 7వ శతాబ్దంలో నిర్మితమైన ఈ ఆలయంలో.. ఉత్తరాయణం, దక్షిణాయన కాలాల్లో సూర్య కిరణాలు నేరుగా మూల విరాట్ ను తాకడం ఇక్కడి ప్రత్యేకతని తెలియజేశారు. లక్షలాదిగా తరలి వచ్చే భక్తుల అవసరాలకు తగినట్లు సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. దీనిని గుర్తించి, రూ.100కోట్లతో సూర్య దేవాలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు రూపొందిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్) ప్రతిపాదనలను ఆయనకు అందజేశారు. ప్రసాద్ పథకంలో ఎంపిక చేయడం ద్వారా అటు పర్యాటక అభివృద్ధితో పాటు జిల్లా అభివృద్ధి, స్థానికులకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మూలధన పెట్టుబడుల కోసం ప్రత్యేక సహాయం పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రూ.113.75 కోట్లు కేటాయించడంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని ముందుకు నడిపించడంతో పాటు ప్రజా సంక్షేమానికి అంకితభావంతో కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో శ్రీకాకుళం జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు తన వంతు పాత్ర పోషిస్తానని స్పష్టం చేశారు.



# పీఏలపై నిఘా

* మాజీ పీఏల అక్రమ, ఆదాయానికి మించి ఆస్తులపై ఏసీబీ, ఇన్‌కంట్యాక్స్ కన్ను
* అధికారపక్ష ఒత్తిడి మేరకే అన్న విమర్శలు

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 29 (వార్త):** గత వైసీపీ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేల వద్ద పలువురు పీఏలపై ఏసీబీ, ఇన్‌కంట్యాక్స్ అధికారులు నిఘా పెట్టిందన్న వదంతులు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వీరి హవా ఎక్కువగా ఉండేది. ఎటువంటి పనైనా ముందుగా ఉద్యోగులు, ప్రజలు వీరిని కలిసి సమస్యలు తెలిపేవారు. వీరు ఆ సమస్యను మంత్రులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లేవారు. అంటే ప్రజలకు, మంత్రులు, ఎమ్మెల్యేలకు అనుసంధానకర్తలుగా వ్యవహరించేవారు అన్న మాట. మంత్రులకు సైతం పీఏల మాటే వేదవాక్కుగా ఉండేదన్న గుసగుసలు కూడా వినిపించాయి. దీన్ని అదనుగా చేసుకుని కొందరు పీఏలు కూడా బాగానే వెనకేసుకున్నారని భోగట్టా. డిప్యూటీ మాజీ సీఎం ధర్మాన కృష్ణదాస్ మాజీ పీఏ మురళికి చెందిన నివాసాల్లోనూ ఏసీబీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించగా పెద్ద ఎత్తున ఆస్తులు వెల్లడయ్యాయి. కోటబొమ్మాళి మండలం దంత గ్రామంలో మూడు ఇళ్లు, మధురవాడలో ఫ్లాట్, గాజువాకలో ఇల్లు, కోటబొమ్మాళిలో ఓ ఇల్లు, శ్రీకాకుళం జిల్లాలో నాలుగు హౌస్ ఫ్లాట్స్, విశాఖ జిల్లా పెందుర్తిలో ఒక ఇంటి ఫ్లాట్, విజయనగరం జిల్లా భోగాపురంలో ఇంటి ఫ్లాట్, శ్రీకాకుళంలో ఓ ఇల్లు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. శ్రీకాకుళం జిల్లాలో 15ఎకరాల 47 సెంట్ల వ్యవసాయ భూమి, 6ఎకరాల 5 సెంట్ల మెట్ట భూమి, ఇంటిలో 520 గ్రాముల బంగారు ఆభరణాలు, బ్యాంకు లాకర్‌లో 536 గ్రాముల బంగారు ఆభరణాలు, ఇంటిలో 11కిలోల 36 గ్రాముల వెండి వస్తువులు, బ్యాంకు ఖాతాలో రూ. 43,223, ఒక కారు, ఒక బుల్లెట్ మోటార్ సైకిల్ ఉన్నట్లు ఏసీబీ తనిఖీలో వెల్లడైంది. ఈ ఆస్తులన్నీ అతని పేరుతోనూ, అతని బంధువుల పేరుతోనూ కూడబెట్టుకున్నట్లుగా ఏసీబీ అధికారులు నిర్ధారించారు. అయితే అధికార పక్ష ఒత్తిడి మేరకే గత ప్రభుత్వ మయాంలో మంత్రులు, పీఏల వద్ద పనిచేసిన పీఏలపై ఏసీబీ సోదాలు జరుగుతున్నాయని పలువురు బహిరంగంగానే అనుకుంటున్నారు.







జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 2న మందసలో మెగా ఉచిత వైద్య శిబిరం

**మందస, నవంబర్29(వార్త):** మందస పట్టణంలో డిసెంబరు 2న మెగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ పండా తెలిపారు. పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా ఈ శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. కేన్సర్ సమస్యలు, కిడ్నీ, గుండె, కీళ్ల సమస్యలు, అన్ని రకాల సాధారణ సమస్యలకు అనుభవజ్ఞులైన వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్సలు అందిస్తామన్నారు. అవసరమైన రోగులకు మందులను కూడా ఉచితంగానే అందజేస్తామన్నారు. బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు కూడా ఉచితం నిర్వహిస్తామని, రాగోలు జెమ్స్ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు జరుపుతారన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు శిబిరం కొనసాగుతుందని, వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## త్వరలో నైపుణ్య గణన

*** జాబ్‌మేళాలు వినియోగించుకోండి * ఎమ్మెల్యే కూన రవికుమార్**
*** ఉద్యోగ మేళాకు మెగా స్పందన**

**ఆమదాలవలస, నవంబర్ 29 (వార్త):** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఆమదాల వలస ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే కూన రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఐదు ప్రైవేటు సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించగా 113 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 32 మందిని వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు కూన రవి కుమార్ మాట్లాడుతూ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని సూచించారు.

యువతలో నైపు ణ్యాలను పెంపొందించేందుకు, ఉపాధి కల్పించేం దుకు నియోజక వర్గంలో ఒక ప్రభుత్వ ఐటిఐ, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు, జిల్లాలో రాబోతున్న మూలపేట పోర్టుకు సంబంధించి అలాగే భోగాపురం ఎయిర్పోర్ట్ కు సంబంధించి అవసరమయ్యే మానవ వనరులకు సంబంధించిన శిక్షణలు అందించాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థను కోరారు. ప్రపం చంలో తొలిసారిగా నైపుణ్య గణన అనే కార్యక్రమం అతి త్వరలో జరగబోతుందని తెలియజేశారు. అనం తరం జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్ జిల్లాలో నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపి, ఈసిఈ విభాగాధిపతి శ్రీనివాస రావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




## 1 నుంచి జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలు

**పలాస, నవంబర్ 29 (వార్త):** పలాసలో వచ్చేనెల 1 నుంచి జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలు నిర్వహిస్తునట్లు స్థానిక గోపిచంద్ రోలర్ స్కేటింగ్ క్లబ్ కోచ్ బి.చంద్రావతి తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు శనివారం సాయంత్రంలోగా పూర్తి వివరాలు అందజేయాలన్నారు. ఇక్కడ గెలుపొందిన వారిని తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9705462218, 9290905399 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## 1న వల్లభరావు మాస్టారు సంస్మరణ సభ

**పలాస, నవంబర్ 29 (వార్త):** సాహుకారి వల్లభరావు మాస్టారు సంస్మరణ సభను వచ్చేనెల1 బొడ్డపాడులో నిర్వహించనున్నామని సర్పంచ్ మదన్ తెలిపారు. ఆరోజు ఉదయం తొమ్మిది గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందని, గ్రామ ప్రజలు, పెద్దలు, ఆత్మీయులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నేడు ర్యాలీ

**పలాస, నవంబర్29 (వార్త):** మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పలాసలో శనివారం ఉదయం అవగాహన ర్యాలీ నిర్వహించనున్నామని గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ తెలిపారు. పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పాత బస్టాండ్ వరకూ ఈ ర్యాలీ ఉంటుందన్నారు. ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాలు, పోలీసు, మున్సిపల్ సిబ్బంది పాల్గొనాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**వంగర, నవంబర్29 (వార్త):** తలగాం గ్రామానికి చెందిన పైల అన్నపూర్ణమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. రాజాం నియోకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మజ్జి గణపతిరావు శుక్రవారం తలగాం వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పైల కోటేశ్వరరావు, కిమిడి అప్పలస్వామి నాయుడు, నరసింహులు, చంటి ఉన్నారు.



## ఎయిర్‌పోర్టు పేరుతో.. పచ్చటి ఉద్దానాన్ని నాశనం చేయొద్దు

*** ఉత్తరాంధ్ర ప్రజాసంస్థ కన్వీనర్, వి.వి.రమణమూర్తి**
*** బాధిత గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకుల పర్యటన**

**మందస, నవంబర్ 29(వార్త):** ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని చేపట్టి పచ్చటి ఉద్దానాన్ని నాశనం చేయొద్దని ఉత్తరాంధ్ర పోరాట సంస్థ కన్వీనర్ రమణమూర్తి, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలోని సముద్రతీర ప్రాంతంలో ఉన్న గ్రామాలను పర్యటించి ప్రజాందోళనకు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ అభివృద్ధి పనులను చేపట్టినా ప్రజలకు ప్రయోజనం, వారి ఆమోదం పరిగణనలోకి తీసుకుని పాలకులు ఆలోచన చేయాలన్నారు. ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని చేపట్టడం సరికాదన్నారు. ప్రజలు తమ నిరసనలు తెలుపుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గమనించాలని కోరారు. మందస, వజ్రపుకొత్తూరు మండలాల సముద్రతీర ప్రాంతాలలోని సుమారు 20గ్రామాల ప్రజల భూభాగంలో గ్రీన్ ఫీల్డ్ కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలను నిలుపుదల చేయాలని కోరారు. ప్రజాందోళన ఉధృతం కాకముందే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంస్థ జిల్లా నాయకులు కొండే సూరి, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ఉత్తరాంధ్ర మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు పోతనపల్లి అరుణ, అధ్యక్షురాలు నాగమణి, అమరుల బంధుమిత్రుల కమిటీ ధనలక్ష్మి, ప్రజా కళా మండలి చిరంజీవి, కుమార్, శ్రీకాంత్, కార్మిక సంఘం ప్రతినిధి పురుషోత్తం, అమ్మారామకృష్ణ, భాస్కరరావు, శ్రీరాములు, ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ జిల్లా నాయకులు సీహెచ్ పాపారావు, రొయ్య నాగు, ఢిల్లీ రావు, శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## 7న మెగా పేరెంట్స్ డే




**వంగర, నవంబర్29 (వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చేనెల 7న మెగా పేరెంట్స్‌డేను నిర్వహించాలని ఎంఈవో-2 యాగంటి దుర్గారావు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం ఎంఈఓ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలతో పాటు గురుకులాలు కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో పేరెంట్స్ డేను నిర్వహించాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సత్సంబంధాన్ని మరింత పెంపొందించడంతో పాటు పాఠశాలల అభివృద్ధికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసిన హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులో విద్యార్థుల మార్కులను తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు.



## వివాదాస్పదంగా 'తల్లికి వందనం'

**ఇచ్ఛాపురం, నవంబర్ 29 (వార్త):** స్థానిక గొల్ల వీధి ఆంధ్రా బాపిస్టు చర్చ్‌లో శుక్రవారం నిర్వహించిన తల్లికి వందనం కార్యక్రమం వివాదాస్పదమైంది. ప్రముఖ వ్యాపార వేత్త వజ్రపు వెంకటేష్ కుమారుడు ఆశిష్ వివాహం సందర్భంగా మున్సిపాలిటీ, మండలం పరిధిలో గల వితంతువులకి చీరలు పంచి ఆశీర్వాదం తీసుకునే కార్యక్రమం చేపట్టారు. ఇందుకు గాను ముందుగా లబ్ధిదారులను ఎంపిక చేసి టోకెన్లు పంచి పెట్టారు. అయితే అది కాస్త చర్చ్‌లో నిర్వహించడంపై స్థానికులు ఆందోళన కు దిగారు. అయ్యప్ప,శివ మాలాధారణ భక్తులు అక్కడకి చేరుకుని మహిళలని ప్రలోభ పెట్టి మత మార్పిడి లకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. దీంతో దిగివచ్చిన నిర్వాహకులు ఇంటి వద్దకు తీసుకుని వెళ్లేందుకు అంగీకరించారు. దీంతో వివాదం సద్దుమణిగింది.



## కలమటను కలసిన సుడా చైర్మన్ కొరికాన

**కొత్తూరు,నవంబర్ 29 (వార్త):** పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకుడు కొరికాన రవికుమార్‌కి సుడా చైర్మన్‌గా ఇటీవల నియమించారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని మాతల గ్రామంలో గల కలమట క్యాంప్ కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, పాతపట్నం మాజీ శాసనసభ్యుడు కలమట వెంకటరమణమూర్తిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఇరువురు కొద్దిసేపు పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలమట కొరికాన రవికుమార్‌కు కలమట అభినందించారు. ఈ సందర్భంగా కలమట మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కలసికట్టుగా పనిచేసి ప్రజలకు సేవలు అందిద్దామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గేదెల చైతన్య, పలువురు జన సైనికులు ఉన్నారు.

## విద్యార్థుల విజ్ఞాన యాత్ర

**శ్రీకాకుళం/గార, నవంబర్ 29 (వార్త):** యూత్ క్లబ్ బెజ్జిపురం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియా లిటరసీ ప్రాజెక్టు సహకారముతో స్కూల్ రెడీనెస్ కార్యక్రమంలో భాగంగా గార ఉన్నత పాఠశాల, కళాశాలకు చెందిన బాలల సంఘ లీడర్స్ 23 మందిని నిర్వాహకులు విజ్ఞానయాత్రకు తీసుకువెళ్లారు. కళింగపట్నం లైట్ హౌస్ వద్దకు తీసుకువెళ్లి వాటి పనితీరుపై వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పి.మాధవి, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ వై.శంకరరావు, పి.ఉమ మహేశ్వరరావు, బి.సంతోషి, వాలంటీర్ సాయి కుమారి , విద్యార్థులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో మహాలింగార్చన

**అరసవల్లి, నవంబర్ 29 (వార్త):** ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి వారి అనివెట్టి మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం మహాలింగార్చన నిర్వహించారు. ఆలయ వేదపండితులు, అర్చకులు విశేష పూజలు చేశారు. పూజల్లో ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ, సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

**ఆమదాలవలస, నవంబర్ 29 (వార్త):** బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఆమదాలవలస ఎస్సై వెంకటేష్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పలు బెల్టు షాపులను తనిఖీ చేశారు. అలాగే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు. ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.



# ‘ధనుష్’ను ఆదుకుంటున్న దాతలు

### ‘పేద కుటుంబం.. పెద్ద కష్టం’ ‘వార్త’కు స్పందన

**మందస, నవంబరు 29(వార్త):** కష్టమొచ్చిందంటే ఆదుకునే దాతలు సమాజంలో ఉన్నారు. ఓ పేద కుటుంబానికి వచ్చిన కష్టాన్ని కొంతమంది మానవతావాదులు విని చలించి, ఆదుకోవడానికి ముందుకు వస్తున్నారు. మనుషుల్లో మానవత్వం ఉందని నిరూపించుకుంటున్నారు. సమస్యలతో సతమతమవుతున్న ఆ కుటుంబానికి సాయం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మందస పట్టణంలోని పొందరవీధికి చెందిన పొందర ప్రభాకర్ పాత్రో, జానకిపాత్రో దంపతులకు ధనుష్ అనే 12 ఏళ్ల కుమారుడు ఉన్నారు. మందసలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల కుమారుడు ధనుష్ తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో వైద్య పరీక్షలు చేయించారు. ధనుష్ పుట్టినప్పటి నుంచే గుండెకు రంధ్రం ఉన్నట్టు వైద్య పరీక్షల్లో తేలింది. దీంతో రక్తం చిక్కగా మారడం.. రక్త ప్రసరణ సరిగ్గా లేకపోవడంతో అనారోగ్య సమస్యలు ఏర్పడ్డాయి. వైద్యం, చికిత్సకు చాలా ఆసుపత్రుల్లో ధనుష్‌కు చూపించారు. ఇప్పటికే రూ.లక్షల్లో వ్యయమయింది. కానీ, వ్యాధి నయం కాలేదు. ప్రభాకర్ కూడా అనారోగ్యంతో బాధ పడుతుండగా వారి కుటుంబంలోని ఇద్దరు వృద్ధులు, భర్త, కుమారుడి పోషణ భారం జానకిపై పడింది. సిమెంట్ పనులకు కూలీగా వెళ్తూ జానకి అతి కష్టమ్మీద

### పేద కుటుంబం..
## పెద్ద కష్టం

* 12ఏళ్ల విద్యార్థికి గుండెకు రంధ్రం
* దాతల సాయానికి ఎదురుచూపు

**మందస, నవంబరు 9 (వార్త):** రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం.. కాయకష్టం చేసుకుని.. ఆ దంపతులు కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఏకైక కుమారుడిని చదివిస్తూ ఏదోలా బతుకు దామన్న ఆ కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది. చిన్న కుటుంబం కావడంతో ఆ పెద్ద కష్టానికి తల్లడిల్లుతున్నారు. దాతల సాయానికై ఎదురు



చూస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మందస పట్టణంలోని పొందరవీధికి చెందిన పొందర ప్రభాకర్, జానకి దంపతులకు ధనుష్ అనే 12 ఏళ్ల కుమారుడు ఉన్నారు. మందసలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. ఉన్నంతలో ఆ కుటుంబ జీవనం సాఫీగా సాగుతోంది. ఇటీవల కుమారుడు ధనుష్ అనారోగ్యానికి గురికావడంతో వైద్య పరీక్షలు చేయించారు. ధనుష్ పుట్టినప్పటి నుంచే గుండెకు రంధ్రం ఉన్నట్టు వైద్య పరీక్షల్లో తేలింది. దీంతో రక్తం చిక్కగా మారడం.. రక్త ప్రసరణ సరిగ్గా లేకపోవడంతో అనారోగ్య సమస్యలు ఏర్పడ్డాయి. వైద్యం, చికిత్సకు చాలా ఆసుపత్రుల్లో ధనుష్‌కు చూపించారు. ఇప్పటికే రూ.లక్షల్లో వ్యయమయ్యింది. కానీ, వ్యాధి నయం కాలేదు. ప్రభాకర్ కూడా అనారోగ్యంతో బాధ పడుతుండడంతో ఆ కుటుంబానికి పెద్ద కష్టం వచ్చిపడింది. కుటుంబంలోని ఇద్దరు వృద్ధులు, భర్త, కుమా

కుటుంబ భారం మోస్తోంది. ఇళ్లు గడవడం ఎంతో కష్టమైన తరుణంలో కుమారుడి అనారోగ్యంతో ఆమె తల్లడిల్లింది. ఓ దాత సాయంతో పుట్టపర్తిలోని శ్రీసత్యసాయిబాబా ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అక్కడి వైద్యులు ఉచితంగా కేవలం ఆపరేషన్ చేయడానికి మాత్రమే అంగీకరించారు. సుమారు మూడు నుంచి నాలుగు నెలల పాటు వైద్య పరీక్షలు, మందులు, ఇతర ఖర్చులకు మాత్రం తాము ఇవ్వలేమని చెప్పడంతో కుమారుడిని రక్షించుకోవడానికి దాతల సాయానికి జానకి ఎదురు చూస్తున్న తరుణంలో ఆ కుటుంబం కష్టాలను ‘జాతీయవార్త’ ఈ నెల 10న ‘పేద కుటుంబం.. పెద్ద కష్టం’ పేరిట కథనం వెలువడింది. అప్పటి నుంచి దాతలు, స్వచ్ఛందసంస్థలు స్పందిస్తూ.. ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ప్రొఫెసర్ పట్నాల మోహనరావు ఆచారి (అమెరికా) రూ.25వేలు, హెల్పింగ్ హేండ్స్ రూ.20వేలు, ఇప్పిలి కేశవరావు(చిట్టి) రూ.10వేలు, కిల్లంశెట్టి శ్రీనివాస్ (అమెరికా) రూ.10వేలు అందజేశారు. అదే విధంగా శానాపతి కిషోర్ కుమార్ రూ.3వేలు, కిల్లంశెట్టి నాగేశ్వరరావు రూ.2వేలు, మామిడి వెంకటరమణ రూ.2వేలు, సుధాకర్ పట్నాయక్, రవి, సూర్యాసంతోష్, దిలీప్ పాణి గ్రాహి, డుంకురు సతీష్, అప్పలకొండ, జినగ శ్రీను చెరో వెయ్యి రూపాయలు, హరిహరినాథ్ రూ.500లు అందించారు. దాతలు 6302329661 జానకిపాత్రో అనే ఫోన్ నంబరుకు మరింత సాయం చేయాలని, ధనుష్‌కు పూర్తిస్థాయి వైద్యానికి మానవతాదృక్పదంతో ఆదుకోవాలని కోరుతున్నారు.



## కళ్లను సంరక్షించుచుకోవాలి

* హెచ్‌ఎం జగదీశ్వరి
* అరసాడ హైస్కూల్లో ఉచిత కంటి పరీక్షలు

**వంగర, నవంబర్ 29 (వార్త):** చిన్నప్పటి నుంచే విద్యార్థులు కళ్లను సంరక్షించుకోవాలని, కంటి వ్యాధులు ఉంటే నిర్లక్ష్యం చేయొద్దని అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండాపు జగదీశ్వరి సూచించారు. విశాఖ ఐ హాస్పిటల్, ఆల్కన్, సైట్ సేవియర్స్ సంయుక్తంగా వంగర మండలం అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించాయి. హెచ్‌ఎం జగదీశ్వరి మాట్లాడుతూ ప్రతి వారి జీవితంలో కళ్లు ముఖ్య భూమిక పోషిస్తాయన్నారు. ఏ విటమిన్‌తో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకుంటే కంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చని తెలిపారు. కంటి జబ్బులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. విశాఖ ఐ హాస్పిటల్ అవుట్ రీచ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఈ సాయి కృష్ణ కుమార్ విద్యార్థులకు ఆరోగ్య సూచనలు చేస్తూ తాము విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు చేస్తూ కళ్లద్దాలను ఫ్రీగా ఇస్తామని, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్స్ కూడా చేస్తామని వివరించారు. వైద్య శిబిరంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు ఆల్కన్, సైట్ సేవియర్స్ చెందిన విద్యా భారతి, భరత్, వంశీకృష్ణ, ఆలీ, వసుప్రదచ రాజు, దుర్గాప్రసాద్, శివ, సుష్మిత, ఇందు, కిషోర్, కంటి వైద్య సిబ్బంది హాజరయ్యారు

## అభివృద్ధి నాది.. బాధ్యత మీది

* రోగులకు మెరుగైన సేవలు అందించాలి
* ఎమ్మెల్యే గొండు శంకర్
* రిమ్స్ అధికారులతో సమీక్షా సమావేశం



**శ్రీకాకుళం టౌన్, నవంబర్ 29 (వార్త):** రిమ్స్ అభివృద్ధికి తాను చొరవ తీసుకుంటానని, రోగులకు మెరుగైన వైద్యం అందించే బాధ్యత మీదేనని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే శంకర్ శుక్రవారం నిర్వహించారు. రోగులకు అందుతున్న సేవలను మరింత మెరుగుపర్చాలన్నారు. అవసరమైన అన్ని అదనపు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉందని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే మంత్రి అచ్చెన్నాయుడితో చర్చించి సమస్య పరిష్కరిస్తానన్నారు. సిటీ స్కాన్, ఎక్సరే తరచూ మొరాయిస్తున్నాయని ఎమ్మెల్యేకు సిబ్బంది తెలపడంతో వాటిని పరిశీలించి తనకు వివరాలు అందిస్తే కొత్త పరికరాల ఏర్పాటుకు చర్యలు చేపడతానన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, నర్సులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులతో మర్యాదగా నడుచుకోవాలని వారిలో సంబంధిత వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. త్వరలోనే ఆసుపత్రిలో మంత్రితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి ఆసుపత్రికి కావలసిన మౌళిక సదుపాయాల కల్పనకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలిపారు. సమావేశంలో రిమ్స్ ఆస్పత్రి అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

## మైదానంలో ఆక్రమణలు తొలగించండి

**ఇచ్ఛాపురం, నవంబర్ 29(వార్త):** రెండు కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తున్నామని, సురంగిరాజా మైదానాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. శుక్రవారం సురంగి రాజా మైదానాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. మైదానం ఆక్రమణలకు గురైనట్టు నా దృష్టికి వచ్చిందని, వెంటనే సర్వే చేయించి ఆక్రమణలు తొలగించాలని తహసీల్దార్ వెంకటరావు, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్‌ను ఆదేశించారు. మైదానానికి ఆనించి ఉన్న గృహాల వాడుక నీరు పైపులను తొలగించాలన్నారు. ఆయన వెంట జనసేన పార్టీ దాసరి రాజు, టీడీపీ నాయకులు కొండా శంకర్‌రెడ్డి, కాళ్ల దిలీప్, లీలారాణి, విశ్వనాథం పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు
# 20 వినతులు

* ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కారానికి చర్యలు చేపట్టాలి
* ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి


**కాశీబుగ్గ, నవంబర్ 29 (వార్త):** ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వచ్చే ప్రజా ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన (మీకోసం) ప్రజా ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుండి 20 వినతలు స్వీకరించారు. ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కాశీబుగ్గ, పలాస పరిసర ప్రాంత ప్రజల కోసం శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ‘ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)’ నందు వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆయా ఫిర్యాదులను గూర్చి సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 20 ఫిర్యాదులు అందాయి. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని సూచించారు.



# అర్ధరాత్రి ఎస్పీ ఆకస్మిక తనిఖీ

* రాత్రీ గస్తీ విధులు పకడ్బందీగా నిర్వర్తించాలి
* అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని, వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించండి
* ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 29 (వార్త):** రాత్రి గస్తీ విధులు పకడ్బందీగా నిర్వర్తించి అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని, వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించి నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని బీట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి సూచించారు. గురువారం అర్ధరాత్రి శ్రీకాకుళం టూ టౌన్ పరిధిలో రిమ్స్ హాస్పిటల్ పోలీసు ఔట్ పోస్ట్, పాలకొండ రోడ్డులోని కృష్ణా పార్క్ వద్ద అర్ధరాత్రి ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి గస్తీ విధుల్లో భాగంగా పోలీసు సిబ్బంది నేర నియంత్రణకు నిరంతరం వాహన తనిఖీలు చేస్తూ, అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ ఉండాలన్నారు.



ఏటీఎంలు, బ్యాంక్‌లను తరువుగా తనిఖీ చేస్తూ సెక్యూరిటీ గార్డుని అప్రమత్తం చేస్తూ ఉండాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారిలో కొందరు లాడ్జిలో ఉండే అవకాశం ఉన్నందున నిత్యం తనిఖీలు చేయాలన్నారు. బస్ స్టాండ్‌ల వద్ద అపరిచిత వ్యక్తుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాత నేరస్తులు కదలికలపై నిఘా వుంచి, పాయింట్ బుక్కులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.

## మాజీ సైనికోద్యోగి ఢిల్లీశ్వరరావుకు నివాళి



**ఇచ్ఛాపురం, నవంబర్ 29 (వార్త):** కవిటి మండలం రాజపురం పంచాయతీ కమలాయిపుట్టుగకి చెందిన మాజీ సైనికోద్యోగి బచ్చు ఢిల్లీశ్వరరావు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సైకిల్‌పై వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురికావడంతో విశాఖపట్నం ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. అతని మృతదేహాన్ని శుక్రవారం కమలాయిపుట్టుగకు తీసుకువచ్చారు. హెడ్ క్వార్టర్స్ కమాండెంట్ విక్రాంత్ పాటిల్, మాజీ యూనియన్ అధ్యక్షుడు కాతిల రామకృష్ణ రెడ్డి, కవిటి మాజీ అధ్యక్షుడు తిరుపతి, కమలాయిపుట్టుగ యూనియన్ అధ్యక్షుడు పితంబర్ రెడ్డి నివాళులు అర్పించారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Working Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546